05ATP31_05ATP31.qxd 31-05-2025 PM 11:09 Page 1



## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జె.సి


కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, మే 31 ప్రభాతవార్త**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహులు పదవీవిరమణ సందర్భంగా కార్యాలయంలో శనివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, కమీషనర్ శివరామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో ఫించన్ల పంపిణీ

**తాడిపత్రిటౌన్, మే 31 ప్రభాతవార్త**


ఫించన్ అందచేస్తున్న దృశ్యం

మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 16వ వార్డు ఇన్‌చార్జ్ వారాది అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్‌నగర్‌లోని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్‌మెన్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, మే 31 ప్రభాతవార్త**
అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఈ నెల 2వతేదీన తహశీల్దార్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నాన విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీచింతలరాయుని ఆలయం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి సంవత్సరమైనా ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. తాడిపత్రి ప్రాంతంలో బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇంకా చిన్న చిన్న పనులు చేసుకునేవారు, నిరుపేదలు చాలీచాలని సంపాదనతో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని చెప్పి వాగ్దానం చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు ఇళ్లు లేని నిరుపేదల అంతా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య సంఘం కార్యదర్శి సాలవేముల సూరి, సిపిఐ సహాయ కార్యదర్శిలు శ్రీరాములు, నాగేంద్ర, రామాంజనేయులు, నాగార్జున, శీనా, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల పహారా నడుమ

## వైసిపి నాయకుని ఇంటి కొలతలు


ఫయాజ్‌బాష ఇంటి కొలతలు వేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, మే 31 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణంలోని 2వవార్డు కౌన్సిలర్ ఫయాజ్‌బాష ఇంటి నిర్మాణం కొలతలు పోలీసుల పహారా నడుము వేశారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమణకు గురిచేసి ఇంటి నిర్మాణం చేపట్టాడన్న ఆరోపణలపై మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ సభ్యులు శనివారం పట్టణంలోని ఫయాజ్‌బాష ఇంటి నిర్మాణం కొలతలు వేసేందుకు తహశీల్దార్, టౌన్ ప్లానింగ్ అధికారులు టిడిపి కౌన్సిలర్లు ఫయాజ్‌బాష ఇంటి వద్దకు చేరుకోగా టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో గొడవలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే కొలతలు కొలిచేందుకు టిడిపి కౌన్సిలర్లను ఇంటిలోకి అనుమతించేందుకు ఫయాజ్‌బాష వ్యతిరేకించగా పట్టణ సిఐ సాయిప్రసాద్ జోక్యం చేసుకొని ఇంటి కొలతలు కొలిచేందుకు ఫయాజ్‌బాషకు నచ్చ చెప్పారు. ఎట్టకేలకు అధికారులు అనుకున్న విధంగా ఫయాజ్‌బాష ఇంటి కొలతలను దాదాపు మూడు గంటల పాటు కొలిచారు. దీనిపై తుది నివేదిక ఏ విధంగా వుంటుందో అని ఆసక్తికరంగా మారింది.

## చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఓబుళదేవరచెరువు, మే 31, ప్రభాతవార్త**


చెట్టుకు వేలాడుతున్న శంకరప్ప

మండల పరిధిలోని పగడాలవారిపల్లిలో కొక్కంటి శంకరప్ప(54) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు శంకరప్ప మద్యాని భానిసఅయ్యాడన్నారు. రెండు రోజుల క్రితం విపరీతంగా మద్యం సేవించి గౌనిపల్లిలో పడిపోయాడన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువెళ్లారన్నారు. అయితే శుక్రవారం తెల్లవారు జామున 5.30 గంటలకు శంకరప్ప ఇంటినండి బయటకు వెళ్లాడన్నారు. ఎంత సేపటికి ఇంటికి తిరిగి రాకపోడంతో చుట్టుపక్కల గ్రామాలు, ఇరత బంధువుల ఇళ్లలో అచూకి కోసం కుటుంబ సభ్యులు గాలించారని, గ్రామసమీపంలోనే లుంగీతో చెట్టుకు ఉరివేసుకుని వేళాడుతూ ఉండటాన్ని గుర్తించి, కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడన్నారు. మృతుని కుమారుడు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించారు. శవాన్ని పోస్టోమార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రజలకు సేవ చేసే భాగ్యం ప్రభుత్వ ఉద్యోగికికే మాత్రమే ఉంటుంది

**- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**ఓబులదేవరచెరువు, మే 31, ప్రభాతవార్త**
ప్రజలకు సేవ చేసే భాగ్యం ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి మాత్రమే ఉందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ పదవి విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగి అయినా జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అన్నారు. రాబర్ట్ విల్సన్ ఎంతో మంచి అధికారిగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అనంత ఆచారి, రంగనాయకులు, మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర , మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ,రెవిన్యూ అధికారులు,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం లక్ష్యం

**- వైకాపా రాష్ట్ర నాయకులు రాజునాయుడు, కుర్లి నర్సిరెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, మే 31, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సిపి బలోపేతం లక్ష్యంగా పనిచేస్తామని బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజునాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కుర్లి నర్సిరెడ్డిలు స్పష్టం చేశారు. ఆ పార్టీ అధిష్టానం బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రాజునాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కుర్లి నర్సిరెడ్డిలను ఎంపిక చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం మండల కేంద్రంలోని స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం వద్ద రాష్ట్ర స్థాయి పదవులు పొందిన ఇనగళూరు గ్రామానికి చెందిన మద్దే రాజునాయుడు, ఉంట్లవారిపల్లికి చెందిన కుర్లి నర్సిరెడ్డిలకు శాలువలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిచిపోయేలా పాలన సాగించారన్నారు. 99 శాతం హామీలను అమలు పరచిన చరిత్ర ఒక్క వైసిపికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గుడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాను ప్రజలకు తెలియచేస్తూ వైఎస్సార్‌సిపి పునర్‌వైభవానికి కృషి చేస్తామన్నారు. అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మాపై ఎంతో విశ్వాసంతో ఈ పదవి ఇచ్చారని వారి నమ్మకాన్ని నిజం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి సత్తాచాటేలా కష్టపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మిరెడ్డి, జడ్పీటిసి దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు రంగారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి, గోవిందు, మాజీ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీరాంజినేయులు, షామీర్‌బాష, చింత రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలచెరువులో సంకల్ప అభియాన్ కార్యక్రమం


రైతులకు ఐసిహెచ్ ఆముదం విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

**కదిరి, మే 31 ప్రభాతవార్త**
ఐసిఎఆర్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో వికసిత్ కృషి సంకల్పిత అభయాన్ కార్యక్రమాన్ని కదిరి రూరల్ మండలంలోని ముత్యాలచెరువు, మున్సిపాలిటీలోని కుటాగుల గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి కెవికె రెడ్డిపల్లి శాస్త్ర వేత్త జి.మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల కోసం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. భూసార పరీక్ష పత్రాలను రైతులకు పంపిణీ చేసి అభివృద్ధి పరిచిన ఆముదం, ఐసిహెచ్ ఐదు విత్తనాలను ఒక్కొ గ్రామంలో ఇద్దరు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు తయారు చేసిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోజాతీయ నూనె గింజల పరిశోధన స్థానం నుంచి సీనియర్ శాస్త్ర వేత్త మంజునాథ్, కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లికి చెందిన శాస్త్రవేత్తలు మాధవి, కోఆర్డినేటర్ రామసుబ్బయ్య, ఉద్యాన అధికారి ప్రతాప్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, ఏడి అగ్రికల్చర్ సనావుల్లా, రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌లో డబ్బులు తేడాపై యువకున్ని కట్టేసి కొట్టిన బంకు యాజమాన్యం

**- యువకున్ని రక్షించిన అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డి**


ఇనుప స్తంబానికి బావాజిని కట్టేసిన దృశ్యం

**కదిరి, మే 31 ప్రభాతవార్త**
సభ్య సమాజం తలదించుకునేలా ఓ యువకున్ని ఆటవికంగా పాశవికంగా స్తంభానికి కట్టేసి చితక బాధిన సంఘటన కదిరి పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. కదిరి మండలంలోని కుమ్మరవాండ్ల పల్లిలోని ఓ పెట్రోల్ బంక్‌లో డబ్బుల వ్యవహారంలో తేడాలు వచ్చాయని, పెట్రోల్ బంక్‌లో పనిచేసే నల్లచెరువుకు చెందిన యువకుడు ఫకృద్దీన్‌ని పెట్రోల్ బంక్ మేనేజర్, వారి అనుచరులు ఇనుప స్తంభానికి కట్టేసి చిత్రహింసలు చేసినట్లు తెలుస్తోంది. . పెట్రోల్ బంక్‌లో రూ.24వేలు తేడా వచ్చిందని అందుకు పెట్రోల్ బంక్‌లో పనిచేసే ఫకృద్దీనే కారణమని బంక్ నిర్వాహకులు అనుమానించి కొట్టడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అమానుష సంఘటనకు పాల్పడిన బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి కదిరి యుపిఎస్ సిఐ నిరంజన్‌రెడ్డి చేరుకుని యువకున్ని రక్షించారు. ఈ విషయంపై బాధితుడికి న్యాయం చేసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నేటి నుంచి కదిరిదేవరపల్లి తిరుపతి రైలు పునఃప్రారంభం

**కంబదూరు, మే 31, ప్రభాత వార్త**
కంబదూరు మండలం కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి రైలు నేటి నుంచి పునఃప్రారంభం అవుతున్నట్లు నైరుతి రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కదిరిదేవరపల్లి రైల్వేస్టేషనులో ఆధునికీకరణ పనుల నిమిత్తం 2023 డిసెంబరు నుంచి ఈ రైలు రాకపోకలు ఆగిపోయాయి. పనులు పూర్తి కావడంతో నేటి నుంచి రైలును యధావిధిగా నడుపుతున్నట్లు తెలిపారు. ఈ రైలు కదిరిదేవరపల్లిలో మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి తిరుపతికి మరుసటి రోజు ఉదయం 5.30 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

## అక్రమ కట్టడాలపై దద్దరిల్లిన కౌన్సిల్ మీట్

**- వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి**


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా, హాజరైన కౌన్సిలర్లు

**కదిరి, మే 31 ప్రభాతవార్త**
మున్సిపాలిటీలో అక్రమకట్టడాలపై కౌన్సిల్ మీట్ ద్దరిల్లింది. శనివారం పట్టణంలో మున్సిపల్‌కార్యాలయంలో కౌన్సిల్ మీట్‌లో భాగంగా చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మొదటిగా అజెండాలో పొందుపరిచిన పలు అంశాలను కౌన్సిల్ మీట్ ఆమోదించగా మరికొన్నింటిని తిరస్కరించింది. జీరో హావర్‌లో కౌన్సిలర్లకు మాట్లాడే అవకాశం ఇవ్వగా.. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఆల్ఫాముస్తఫా అక్రమ కట్టడాలపై మున్సిపల్ శాఖ అధికారులను నిలదీశారు. రూ.50లక్షల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి భవనాలు నిర్మించినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం మరో కౌన్సిలర్‌ఫయాజ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసిందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కౌన్సిలర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. పట్టణంలో రోజురోజుకు కుక్కల బెడద ఉందని అధికారులు చొరవ తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈ సందర్భంగా నూతన చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా మాట్లాడుతూ..అన్నివార్డులకు నిధులు కేటాయింపులో న్యాయం చేస్తామన్నారు. అంతకు ముందు కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాకముందే పహల్గాం ఉగ్రదాడిలో వీర మరణం పొందిన మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరన్‌కుమార్, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ ఆచారి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడి పై కేసు నమోదు

**కదిరి, మే 31 ప్రభాతవార్త**
భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పట్టాలను విక్రయించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిన భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు అహ్మద్ వలిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భవన నిర్మాణ కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్‌సిఐ నారాయణరెడ్డి అహ్మద్ వలిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్డిఓ కార్యాలయం ముందు దాదాపు 200 పట్టాలకుపైగా నకిలీని సృష్టించి ఒక్కొ పట్టాను లక్షల రూపాయలకు అహ్మద్ వలి విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడంతో నకిలీ పట్టా వ్యవహారం బట్టబయలైంది. 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం 317 పట్టాలను మంజూరు చేసింది. అప్పట్లో సంఘం అధ్యక్షులుగా ఉన్న అహ్మద్ వలి కొందరికి పట్టాలు ఇచ్చి మిగతా వన్ని తనవద్దే ఉంచుకున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర లక్షల్లో ఉండటంతో అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు పట్టాలను అందజేయకుండా ఇష్టాను సారంగా ఒక్కొ పట్టాను అహ్మద్ వలి తన అనుచరుల ద్వారా ఇతరులకు లక్షల రూపాయలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నట్లు విమర్శలు లేకపోలేద. ఈ విషయంపై భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. జిల్లా కలెక్టర్ చేతన్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విచారణ చేపట్టడంతో నకిలీ పట్టాల వ్యవహారం బట్టబయలైంది.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు



సమాచార హక్కు చట్టంపై ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అనంతపురం వైద్యం మే 31 ప్రభాతవార్త**
వివిధ గ్రామీణ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులకు సీనియర్ అసిస్టెంట్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వన్నూరప్ప , వర్కింగ్ ప్రసిడెంట్ ఇమామ్ , వైస్ ప్రసిడెంట్ నబీరాసుల్లా పాల్గొని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న క్రమంలో ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని అములు పరచి ప్రజలకు పారదర్శక మరియు సుపరిపాలన అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా యుగంధర్ , డా అనుపమ జేమ్స్ , డా నారాయణ స్వామి , కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు , డెమో త్యాగరాజ్ , గంగాధర్ , శ్రీనివాసులు , విజయ భాస్కర్ రెడ్డి ,సురేష్ ,పవన్ ,కమలాకర్ రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## ఈ నెల 2వ తేదీన గుత్తి కోటలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
ఈ నెల 2వ తేదీన గుత్తి కోటలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికాలను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి యోగాంధ్రపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్‌కి సంబంధించి వాట్సప్ గ్రూపు తయారు చేయాలని, అందులో ఏమేం చేస్తున్నారు అనేది తెలియజేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21వ తేదీన చేపడుతున్న కార్యక్రమాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాలు, స్థలం వున్న చోట నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడు రేషన్‌షాపును ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**అమడగూరు, మే 31 ప్రభాతవార్త**
మండలంలోని మహమ్మదాబాద్‌లో డీలర్ రెడ్డప్పకు మంజూరైన చౌకధాన్యపు దుకాణాన్ని ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రారంభించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా స్వయంగా డీలర్లే రేషన్ సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ చౌకధాన్యపు దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలంలోని స్టోర్ డీలర్లు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆయన తెలియచేశారు.

## నేడు సంగీత విభావరి

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**
ఇళయ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు (ఆదివారం)న అనంత ఉపాధ్యాయ కళా సమితి వారి ఆధ్వర్యంలో అనంత వర్ధమాన సినీ సంగీత గాయకులతో స్థానిక లలిత కళాపరిషత్ ఓపెన్ హాల్‌లో సాయంత్రం 5:40 గంటలకి శివపూజకు చివురించిన సిసి మువ్వ స్వరరాజు ఇళయరాజు మ్యూసికల్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, అనంత ఉపాధ్యాయ కళాశాల సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారి బాలమురళీకృష్ణ, బోయ రామాంజి, చాగంటి మౌలిలు ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రమశిక్షణ, అంకితభావం, సమర్ధతకు మారు పేరు అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి

**- జిల్లా ఎస్‌పి పి.జగదీష్**


పదవీవిరమణ పొందిన అదనపు ఎస్‌పిని సన్మానిస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
క్రమశిక్షణ, అంకితభావం, సమర్ధతకు మారు పేరు అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి అని జిల్లా ఎస్‌పి జగదీష్ పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన అదనపు ఎస్‌పిని శనివారం స్థానిక పోలీసు కన్వెన్సన్ సెంటర్లో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ అదనపు ఎస్‌పిగా డి.వి.రమణమూర్తి జిల్లాలో మంచి సేవలు అందించారన్నారు. పోలీసు పరిపాలనే కాకుండా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి విధులు అప్పగించినా విజయవంతంగా నిర్వర్తించారన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుని జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తెచ్చేలా పని చేయడం అభినందనీయమన్నారు. అనంతరం అదనపు ఎస్‌పి డివి రమణమూర్తి మాట్లాడుతూ పోలీసుశాఖలో చేరి ప్రజలకు సేవలందించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం ఉద్యోగంలో ఉంటుందన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తిని జిల్లా ఎస్‌పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 14వ బెటాలియన్ కమాండెంట్, ఏ.ఆర్ అదనపు ఎస్‌పి షేక్ ఇలియాజ్‌బాషా, డిఎస్‌పిలు రవిబాబు, వెంకటేశులు, శ్రీనివాస్, మహబూబ్‌బాషా, నీలకంఠేశ్వరరెడ్డి (ఏఆర్ ), గుర్నాథ్‌బాబు, ప్రసాద్‌రెడ్డి, బి.వి.శివారెడ్డి, ప్రభాకర్, మహేశ్వర్‌రెడ్డి, ఏఓ రవిరాంనాయక్, సిఐలు, ఎస్‌ఐలు, పోలీసుశాఖ అనుబంధ విభాగాల అధికారులతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిష్టయ్యని సన్మానించిన వైయస్ఆర్ టిఎఫ్ నేతలు


జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిష్టయ్యని సన్మానిస్తున్న వైయస్ఆర్ టిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దాదాపు 6 సంవత్సరాలు అసిస్టెంట్ డైరెక్టర్ భాధ్యతలు నిర్వహించి విశేష సేవలు అందించిన కిష్టయ్య పదవీవిరమణ చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఓబుళపతి ఆధ్వర్యంలో దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, అల్తాఫ్ హుస్సేన్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి మాట్లాడుతూ కిష్టయ్య సార్ 39 సంవత్సరాలు అంకిత భావంతో, నిబద్ధతతో పని చేసి ఉన్నతాధికారులు మన్ననలు పొందారు అని కొనియాడారు.

## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు


గడ్డివాముల్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాల్లో ప్రజలకు సూచించారు. కర్ణాటక మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం అనుమా నితులు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లు, పశువుల పాకలు, గడ్డి వాములు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పాత కేసుల్లోని నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

**తాడిపత్రిరూరల్, మే 31 ప్రభాతవార్త**
తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## నేడు బలిజ విద్యార్థులకై ప్రతిభా పురస్కారాలు

**అనంతపురం వైద్యం మే 31, ప్రభాతవార్త**
2024 25 10వ తరగతి ఫలితాల్లో 550 మార్కులు పైగా సాధించిన బలిజ విద్యార్థులకు నేడు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షుడు మున్నా నగర్ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తు చేసుకున్నారని వారికి ఆదివారం అనంతపురం నగరంలోని బాలాజీ ప్రార్థన మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రతిభ పురస్కారాలు అందజేస్తామని పేర్కొన్నారు.

## నేడు బియ్యం పంపిణీలో పాల్గొనన్ను ఎమ్మెల్యే

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం పాత విధానంలో రేషన్ పంపిణీ విధానాన్ని ఆదివారం నుండి ప్రారంభించనుంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో రేషన్‌షాప్‌ల్లో సరుకులను పంపిణీ చేయనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు హౌసింగ్ బోర్డులోని 91వ రేషన్‌షాప్, 9గంటలకు హమాలీకాలనీలోని 96వ రేషన్‌షాప్, 9.20 గంటలకు నాయక్‌నగర్‌లోని 36వ రేషన్‌షాప్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సరుకులు పంపిణీ చేయనున్నారు.

06ATP27_06ATP27.qxd 31-05-2025 PM 10:44 Page 1



## పెన్నహోబిళంలో వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

### -శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త


శ్రీవారి ప్రకారోత్సవం దృశ్యం

వంండల పరిధి లోని ప్రసిద్ధ వృణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం జేష్ట మాసం శుద్ధ పంచమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని ప్రాకా రోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండిని ఢీకొన్న బొలేరో లగేజీ వాహనం

### -ఎద్దు మృతి, రైతుకు స్వల్ప గాయాలు

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త


ఘటనా స్థలంలో మృతి చెందిన ఎద్దు, ధ్వంసమైన ఎద్దుల బండి, స్వల్పంగా గాయపడిన రైతు ఉప్పర సుంకన్న

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధి లోని విడపనకల్లు శివారు భారత్ పెట్రోల్ బంకువద్ద శనివారం ఉదయం ఎద్దుల బండిని బొలేరో లగేజీ వాహనం ఢీకొట్టింది. దీంతో ఎద్దు మృతి చెందగా రైతు ఉప్పర సుంకన్నతోపాటు మరో ఎద్దు గాయప డింది. పొలంపనుల నిమిత్తం రైతు సుంకన్న ఎద్దుల బండిలో వెళుతుండగా అనంతపురం వైపు నుండి బళ్లారికు వెళుతున్న బొలేరో లగేజీ వాహనం బలంగా ఢీకొంది. ఎద్దులబండిని ఢీకొన్న అనంతరం లగేజీవాహం కొంతదూ రం ముందుకెళ్లిపోయి పాఠశాలసమీపంలో నిలిపిఉంచగా స్థానికులు గుర్తిం చారు. ప్రమాదంలో ఎద్దుల బండి ధ్వంసం కాగా ఎద్దు మృతి చెందడంతో లక్ష రూపాయలకుపైగా నష్టం వాటిల్లింది. విడపనకల్లు పోలీసులు లగేజీ వాహనం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఆంజినేయ స్వామికి పూజలు

అగళి, మే 31 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అగళి చెరువు కట్టపై ఉన్న ఆంజినేయస్వామికి శనివారం రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. ఉదయాన్నే స్వామికి అభిషేకాలు నిర్వహుంచారు. ఆంజినేయస్వామిపై పూజారి వివిధ మంత్రా లను చదువుతూ పూజలు నిర్వహించారు. మహామంగళ హారతి అనంతరం పంచామృతాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఒక్కరోజు ముందు.. తెలవారకనే పింఛన్

అగళి, మే 31 ప్రభాతవార్త


పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పుటి నుంచి వృద్దులకు, అంగవైకల్యంలకు తెలవారకనే ఇంటి ముందుకు చేరి 4వేల రూపాయల పెన్షన్లను అందజేస్తున్నారు. మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత జగన్ ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల పట్టిందని, అదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మ ఉఖ్యమంతి అయి మొదటి నెలలోనే 1000పెంచి మూడునెలల బకాయిలనుకలిపి పెన్షన్ఇచ్చిన ఘనత చంద్ర బాబుదని, సంక్షేమానికిచిరునామా తెలుగుదేశం ప్రభుత్వమనిఈ సందర్భం గా టిడిపి నాయకులు అన్నారు. అల్లికెర గ్రామంలో డీలర్ రామన్న, స్వామి పూజారి తదితరులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్ర సిద్ధర బెట్టకు తరలిరండి వీరభద్ర-శివాచార్యస్వామిజీ

అమరాపురం మే 31 ప్రభాతవార్త


కరపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

శ్రీ క్షేత్ర సిద్ధరబిట్ట బాళేహోన్నూరు శాఖ మఠం 19వ వార్షికోత్సవ వేడుకలను ఈనెల8 తేదీన శ్రీ జగద్గురు రేణుక ఆచార్య, శ్రీ జగజ్యోతి బసవేశ్వర జయంతోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు సిద్ధరబెట్ట క్షేత్ర పీఠాధిపతులు వీరభద్ర శివాచార్య స్వామిజీ తెలిపారు. మండల కేంద్రంలోని బసవేశ్వర దేవాలయం నందు వీరశైవ సంఘం సభ్యులతో పాటు భక్తులనుదేశించి మాట్లాడారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సామూహిక వివాహాలు మరియు జన జాగృతి ధర్మ సమారంబ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 6వతేదీన గంగా పూజ ధార్మిక మరియు గణపతి పూజ కార్యక్రమాలు,7న పుస్తక దాసోహ సమారంభ కార్యక్రమం, ఉచిత సామూహిక దీక్షా సమారంభ కార్యక్రమం, 8న పల్లకి ఉత్సవం మరియు సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమాలను దేవస్థానం ఆవరణ నందు ఏర్పాటుచేసినట్లు స్వామీజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిట్టనడుకు మంజునాథ స్వామి, వీర శైవ సేవా సంఘం నాయకులు కేవై శివకుమార్, వలస శివ రుద్రప్ప, డాక్టర్ బసవరాజు, ఆరాధ్య, రవికుమార్, బాబు తదితరులు స్వామీజీ సమక్షంలో వార్షికోత్సవ కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామికి విశేష పూజల అనంతరం స్వామీజీ ఆశీస్సులను పొందారు.

## వికలాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

వజ్రకరూరు మే 31 ప్రభాతవార్త


పింఛన్ అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వికలాంగులకు కూటమి ప్రభుత్వ ఇంటి వద్దనే పింఛన్ అందిస్తూఅండగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు రాకెట్ల తిమ్మప్ప, బ్యాళ్ల ఈశ్వరయ్య, సదానంద, పోలికి దుర్గన్నలు తెలిపారు. మండలంలోని గడే హోతురు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులతో కలిసి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన వాగ్దానం మేరకు వికలాంగులకు ఆరు వేల రూపాయలు, మంచంపై పడి ఉన్న వారికి పదిహేనువేల రూపాయలు అందిస్తూ వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తోందని తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో అటు అధికారులకు ఇబ్బంది కలుగకుండా ఇటు లబ్ధిదారులు ఆందోళన చెందకుండా,ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేసిందన్నారు. దీని పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేవలతోనే గుర్తింపు సాధ్యం

వజ్రకరూరు మే 31 ప్రభాతవార్త


వంట మనిషి రామాంజనేయులను సన్మానిస్తున్న హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు సిబ్బంది

ఉద్యోగులు వారు అందించిన సేవలతోనే గుర్తింపు పొందుతారని బిసి హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు తెలిపారు శనివారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నందు వంట మనిషిగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు వసతి గృహమునందు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 41 సంవత్సరాలుగా వంట మనిషిగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పిల్లలకు సకాలంలో రుచికరమైన భోజనాలు అందించడం తోపాటు వారి బాగోగులను కూడా చూసుకున్నారని ఆయనను కొనియాడారు .విధులు లో భాగంగా ఎంతో మంది పిల్లలకు రుచికరమైన భోజనాన్ని అందిస్తూ వారి ఇంటిని మరిపిస్తూ విద్యార్థుల వద్ద మంచి పేరును సంపాదించుకున్నాడు అన్నారు .అనంతరం ఆయనను సిబ్బందిశాలువా కప్పి సన్మానించారు. బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భారత సేవా రత్న అవార్డు గ్రహీత మల్లికార్జున, క్రాంతి,వెంకటేశు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులను పునరుద్ధరించండి అమరాపురం ఎంపీపీ ఈరన్న

అమరాపురం మే 31 ప్రభాతవార్త


అమరాపురం ఎంపీపీ దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిరుపేదలకు అండగా ఉండి ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటున్న ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అమరాపురం ఎంపీపీ కెంకెరఈరన్న కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలకు దీటుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థను రక్షించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు .ఆర్ డి టి సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ యాక్ట్ అనుమతులు లేని కారణంగా ఉమ్మడి జిల్లాల్లో ఎంతోమంది నిరుపేదలకు అందాల్సినఇండ్లు,నిరుపేద విద్యార్థులకు చేతనందించే విద్యావ్యవస్థ కుంటుపడినట్లు ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను చదివే వెనుకబడిన మరియు బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలో చదివే అవకాశాన్ని కోల్పోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. లక్షలాదిమంది నిరుపేదలకు సేవ చేసే ఆర్‌డిటి సంస్థను రక్షించి ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజా ప్రతినిధులను ఆయన కోరారు. నిరుపేదలకు చేయూతనిచ్చే ఆర్డిటి సంస్థను కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## జాబ్ మేళాకు స్పందన..

ధర్మవరం రూరల్ మే 31 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థినీలను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్

పట్టణ పరిధి లోని సాయిబాబా గుడి సర్కిల్ నందు శ్రీనివాస డిగ్రీ కళాశాల యందు శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ముసలి రెడ్డి తెలియజేశారు. జాబ్ మేళా కార్యక్రమానికి కేఎల్ గ్రూప్స్ అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ కంపెనీ తరఫున రఘునాథ్ రెడ్డి, ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కంపెనీకి ఈర్షద్ అహ్మద్, లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు మొత్తం విద్యార్థినిలు 78 మంది హాజరు కాగా... వీరిలో 11మంది కేఎల్ గ్రూప్స్ అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ కంపెనీ కి ఎంపికయ్యారు.ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కంపెనీకి ఇద్దరు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపల్ ముసలిరెడ్డిని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ వెంకట కృష్ణ కిషోర్ అభినందించారు.

## 2న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర ప్రజా సమస్యల పరిష్కార వేదిక -తహశీల్దార్ ఓబులేసు

గుత్తి, మే 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఈ నెల 2వతేదీ సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఓబులేసు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గుత్తి కోటపై గుర్రపు శాల వద్ద దాదాపు వెయ్యి మందికి పైగా ఔత్సాహికులతో యోగా అభ్యాసాలను చేపడతామన్నారు. అదేవిధంగా గుత్తి ఆర్ఎస్ రోడ్డులోని వసుధ ఫంక్షన్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సి.ఎస్.డి.టి. సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతున్న దృశ్యం

# విహార యాత్రలో విషాదం..!

### - బూదగవి వద్ద కారును ఢీకొన్న కేఎస్ ఆర్టీసీ బస్సు- ప్రమాదంలో ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు- 42వ నంబర్ జాతీయ రహదారిలో దుర్ఘటన- తీవ్రంగా గాయపడిన వారు జిల్లా కేంద్రం తరలింపు - గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం


కారును ఢీకొన్న కేఎస్ ఆర్టీసీ బస్సు, మృతి చెందిన వృద్ధుడు జాన్‌రెడ్డి, కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీస్తున్న దృశ్యం, తీవ్రంగా గాయపడిన జాన్‌రెడ్డి భార్య విశ్రాంత ఉపాధ్యాయురాలు చిన్నమ్మ



తీవ్రంగా గాయపడిన కుమార్తె శైనీ దీప్తి, తీవ్రంగా గాయపడిన మనవడు రోహన్, తీవ్రంగా గాయపడిన డ్రైవర్ రమణ, సురక్షితంగా బయటపడిన కేఎస్ ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త

వేసవి సెలవులు కావడంతో విహార యాత్రకు వెళ్లి సంతోషంగా తిరుగు ప్రయాణమైన కుటుంబంలో విషాదం అలుముకుంది. ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం మధ్యాన్నం కారును కేఎస్ ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ధర్మవరం పట్టణానికి చెందిన ప్రైవేటు పాఠశాల కరెస్పాండెంట్ జాన్‌రెడ్డి (80) అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందగా అతని కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... ధర్మవరం పట్టణానికి చెందిన జాన్‌రెడ్డి సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను నిర్వహిస్తున్నారు. అతని భార్య చిన్నమ్మ విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వారి కుమార్తె శైనీ దీప్తి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని అమీన్‌పూర్‌లో ఉంటూ హెచ్‌సీఎల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. ఆమె కొడుకు రోహన్ 10వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో తల్లిదండ్రుల వద్దకు కుమార్తె శైనీ దీప్తి, మనవడు రోహన్ ధర్మవరం వచ్చారు. దీంతో వారు నలుగురూ కలిసి తమ కారులో శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోని హంపీకు వెళ్లారు. రాత్రి బళ్లారిలో బసచేసి శనివారం అక్కడి నుండి ధర్మవరంకు తిరుగు పయణమయ్యారు. వారి కారు ఉరవకొండ మండలం బూదగవి గ్రామంవద్దకు రాగానే ఎదురుగా ఉరవకొండ నుండి గంగావతికు వెళుతున్న (అనంతపురం-బళ్లారి-గంగావతి) కేఎస్ ఆర్టీసీ బసు్స ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొంది. దీంతో కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు అయింది. కారులో ముందు సీటులో కూర్చొనివున్న వృద్ధుడు జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో ఆయన భార్య చిన్నమ్మ, కుమార్తె శైనీ దీప్తి, మనవడు రోహన్‌తోపాటు డ్రైవర్ రమణ తీవ్రంగా గాయపడ్డారు. కారులో ఇరుక్కొని పోయిన వారిని హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, యుపీఎస్ సీఐ బి.మహానంది సిబ్బంది, స్థానికులతో కలిసి రాడ్లతో కారు తలపులు మెండి అతికష్టం మీద బయటకు తీసి 108 అంబులెన్స్‌ల్లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు తీవ్రంగా గాయపడిన నలుగురిని మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పౌర హక్కులు సాధించాలంటే విద్యతోనే సాధ్యం

### -చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాలి -చదువుతోనే అభివృద్ధి....కొండాపురంలో పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన

గోరంట్ల, మే 31 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరమని వక్తలు పేర్కొన్నారు. శనివారం గోరంట్ల మండలంలోని కొండావుర ం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో తహశీల్దార్ మారుతి అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,


సమావేశానికి హాజరైన ప్రజలు

ఈ సందర్భంగా ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు పెడపల్లి శ్రీనివాస్‌నా యక్, డివిజన్ కమిటీ సభ్యులు గంగాధర్, విఆర్ఓ ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణితో పాటు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో చదువుపై మక్కువ కలగాలని పిల్లలకు తప్పనిసరిగా మంచి విద్య అందించేందుకు తల్లిదండ్రులు తోడ్పాటు ఇవ్వాలని విద్యతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుంటేనే చట్టాలు, పౌర హక్కులు, సమాజంపై మరింత అవగాహన పెరుగుతుందన్నారు. అదేవిధంగా పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే సమావేశాల్లో తమ సమస్యలను తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని, ప్రధానంగా చట్టాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సి ఎస్‌టి జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాయక్ పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అయితే కొండాపురం దళితవాడలో తాగునీటి సమస్యతోపాటు మురికి నీటి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో వీధులు అంధకారంలో వుండడంతో తిరగలేక పోతున్నామన్నారు, అదేవిధంగా ఎస్‌సి కాలనీలోని ప్రధాన రోడ్లలో సరైన కాలువలు నిర్మించక పోవడంతో నీరంతా వర్షం వచ్చినప్పుడు ప్రజలు తిరగలేని విధంగా నీరు నిలబడడంతో పాటు, పెద్ద వంక వస్తుందని ప్రమాదం జరిగే అవకాశం వుందని తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు, కదిరి - గోరంట్ల రహదారి నుండి కొండాపురం గ్రామానికి రావడానికి దాదాపు రెండు కిలోమీటర్ల పైగా మట్టి రోడ్డు గుంతలమయం కావడంతో వర్షాకాలంలో ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే తారు రోడ్డుతో పాటు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు, ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలుపరిష్కరించేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ మారుతి, ఎంపిడిఓ నరేంద్రకుమార్‌లు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి మున్సిపల్ కౌన్సిల్ మీట్ వాయిదా

గుత్తి, మే 31 ప్రభాతవార్త


కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం జరగాల్సిన నేపథ్యంలో అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా తెలిపారు. తదుపరి సమావేశం వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలియచేశారు. అదేవిధంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకై సంబంధిత గ్రామ సచివాలయ కార్యదర్శులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సిద్ధరబెట్ట మఠం 19వ వార్షికోత్సవంను జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మడకశిర మే 31 ప్రభాతవార్త

శ్రీక్షేత్ర సిద్ధర బెట్ట బాళెహోన్నూరు ఖాసా శాఖ మఠద 19వ వార్షికోత్సవ ఆహ్వానం కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మడకశిర పట్టణం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహం నందు తుమకూరు జిల్లా కొరటగేరె తాలుక్ సిద్ధర బెట్ట శ్రీశ్రీశ్రీ సెటస్థల బ్రహ్మ వీరభద్ర శివాచార్య


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ

స్వామి శనివారం సమావేశం లో పాల్గొని తేదీ 6/06/2025 నుండి 8/06/2025 వరకు జరుగు 19వార్షికోత్సవ మరియు సామూహిక వివాహ కార్యక్రమం జరుగునని కావున నియోజకవర్గంలోని ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారుకోరారు.ఈ కార్యక్రమం లో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జయదేవ స్వామి, మీడియా కో ఆర్డినేటర్ బెగార్లపల్లి రవి, శ్రీనాథ్ మూర్తి, శశిధర్, డాక్టర్ రవి శంకర్, ఆపద్ధర్మ మున్సిపాలిటీ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్లు ఉమాశంకర్, హనుమంతు, నాగేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ తలమర్ల సుబ్బారాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు, హాస్పిటల్ కమిటీ మెంబర్ కృష్ణమూర్తి, తెలుగు యువత తిమ్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్ఎస్ సిఎస్ఐ చర్చి నూతన కమిటీ ఎంపిక

గుత్తి, మే 31 ప్రభాతవార్త


నూతన కమిటీ ఎంపికైన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ సిఎస్ఐ చర్చి నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్చి ఫాదర్ రెవరెండ్ డేవిడ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా చార్లెస్ ఎంపికయ్యారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా సాల్మన్‌రాజ్, ప్రసాద్‌రావు, రవిబాబు, రూతు, కళావతి, రాజకుమారి, షారోన్‌బాబు, అనిల్‌కుమార్, స్టెల్లాలు ఎంపికయ్యారు.

## గుత్తి ఆర్ఎస్‌లో నాకాబంది

గుత్తి, మే 31 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌లో శనివారం ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ఎదురుగా వున్న దళితవాడలో అనుమానస్పద గృహాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా పలు వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతియుతంగా జీవించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి ప్రజలు తమకు సహకరించి సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలను గోప్యంగా వుంచుతామని ఎస్ఐ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, ప్రకాష్, హోంగార్డు పీరా, సిబ్బంది పాల్గొన్నారు.


గుత్తి ఆర్ఎస్‌లో ఎస్ఐ సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

# బీడీ, సిగరెట్, గుట్కా, ఖైనీ లాంటి పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్

-పొగాకు వ్యతిరేక దినోత్సవంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త




రాకెట్లలో జరిగిన పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ

బీడీ, సిగరెట్, గుట్కా, ఖైనీ లాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించడంవల్ల క్యాన్సర్ మొదలైన జబ్బుల బారిన పడాల్సి వస్తుందని వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రాకెట్ల గ్రామంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ 'ప్రకాశవంతమైన ఉత్పత్తులు-చీకటి ఉద్దేశాలు ఆకర్షణను బయట పెట్టడం' అనే నినాదంతో ఈ ఏడాది పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పొగాకు ఉత్పత్తులకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లుశేఖర్, స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పాత్ర కీలకమైంది

-పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కొనియాడిన వక్తలు



ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ దంపతులను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త

కళాశాల అభివృద్ధితోపాటు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు తీసుకురావడంలో ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ కీలక పాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ అట్టహాసంగా జరిగింది. కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ దంపతులను కళాశాల సిబ్బంది, సీబీడీసీ సభ్యులు, ఆహ్వానితులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2019 మార్చి 3న ఉరవకొండలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డా॥జి.రామకృష్ణ గడిచిన 6 సంవత్సరాల కాలంలో కళాశాల రూపురేఖలను మార్చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.యూనివర్సిటీ పరీక్షల విభాగాధిపతి డాక్టర్ రమణ, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్లు మురళీధర్‌రావు, రంగస్వామి, ఎస్.కె.యూనివర్సిటీ కామర్స్ ప్రొఫెసర్ ఆంజనేయులు, లక్ష్మయ్య, జ్ఞానేశ్వర్, రఘురామమూర్తి, కె.కె.ప్రసాద్, సీబీడీసీ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేపులపర్తిలో హెచ్‌ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

బ్రహ్మసముద్రం మే 31 ప్రభాతవార్త



ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళా బృందం వారి చేత వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.విఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి ప్రజలకు జంగం శ్రీనివాసులు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డెవలప్మెంట్ సొసైటీ సంస్థ (రీడ్స్) ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ ఎంఈఏ కుమార్, ఏఎన్ఎం వరలక్ష్మి ఓ.ఆర్.డబ్ల్యూస్ పద్మ ,నీలవతి, నాగరాజు పీర్ ఎడ్యుకేటర్స్ మరెక్క, అనూష, తిప్పేరుద్ర, లక్ష్మీదేవి, యశోద, పుష్ప ప్రజలు , జంగం శ్రీనివాసులు కళా బృందం పాల్గొనడం జరిగింది.

# పోగొట్టుకున్న నగల బ్యాగును బాధితుడికి అప్పగించిన పోలీసులు

గుంతకల్లు, మే 31 ప్రభాతవార్త



ఆభరణాలను బాధిత కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

బంగారు, వెండి ఆభరణాలు వున్న బ్యాగును పోగొట్టుకున్న బాధితుడికి వన్ టౌన్ పోలీసులు 2 గంటల వ్యవధిలో రికవరీ చేసి తిరిగి అప్పగించారు. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామానికి చెందిన ఎస్.కె మహమ్మద్‌వలి శనివారం ఆదోని పట్టణంలో 20 తులాల వెండి, 10 గ్రాముల బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. అక్కడి నుండి గుంతకల్లు మీదుగా స్వగ్రామానికి వెళ్లేందుకు రైల్వే స్టేషన్‌లో దిగి ఆటోలో బస్టాండ్‌కు వెళ్లారు. బ్యాగును ఆటోలోమర్చిపోయిన బాధితుడు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సిఐ బి.మనోహర్ ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ కుమారస్వామి రైల్వే స్టేషన్ రోడ్డులో ఆటోను గుర్తించి బ్యాగును తిరిగి బాధిత కుటుంబానికి అప్పగించారు. ఇదిలా వుండగా ఆటో డ్రైవర్ కూడా బ్యాగును గుర్తించకపోవడం గమనార్హం. దీంతో సిఐ సిబ్బందిని అభినందించారు.

# నెమకల్లు ఆంజనేయ స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు.



**బొమ్మనహల్ మే 31 ప్రభాతవార్త :** బొమ్మనహల్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నేమకల్లు ఆంజనేయ స్వామికి విశేషంగా ఉదయం పంచామృత అభిషేకం, విశేషాలంకారం పుష్పాలంకరం, మరియు హనుమత్ హోమం కార్యక్రమం జరిగింది.తర్వాత అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది అని ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ ఆచార్యులు తెలియజేశారు.మరియు ఉప ఆచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొంది స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# గుండిగానిపల్లిలో పౌర హక్కులపై అవగాహన

బ్రహ్మసముద్ర మే 31 ప్రభాతవార్త



పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామం నందు శనివారం పౌరుల హక్కుల దినోత్సవ సందర్భంగా తాసిల్దారు సుమతి పౌరుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండిగానిపల్లి గ్రామం లో ఉన్న సమస్యలపై ప్రజలతో చర్చిస్తూ గ్రామ ప్రజలకు పౌరుల హక్కుల దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగిరెడ్డి, వీఆర్వో ఆంజనేయులు, బజ్జన్నగౌడ, రవీంద్ర, రామచంద్రప్ప, ఈరన్న, రామంజి, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సందర్భంగా సన్మానం

అమరాపురం మే 31 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలో గౌడనకుంట ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయుడిగా సేవలందించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడి గా బదిలీపై వెళ్లిన బి. కృష్ణమూర్తి శనివారం పదవి విరమణ పొందారు. దాదాపు 30 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు సేవ అందించి ఈమధ్య జరిగిన పదోన్నతి ప్రక్రియలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొంది శనివారం పదవి విరమణ చేయు సందర్భాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు ఘనంగా శాలువపూలమాలల తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# ప్రతి రైతుకు సరిపడే విత్తనాన్ని పంపిణీ చేయాలి - ఏపీ రైతు సంఘం

రాయదుర్గం, మే 31 ప్రభాత వార్త

నియోజకవర్గంగా ఉన్న వేరుసెనగ పంట రైతులకు సరిపడే విత్తనాన్ని అందించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముల్లా శర్మాస్వలి సిపాయి పార్టీ తాలూకా కార్యదర్శి గౌస్ పీర్ మాట్లాడుతూ. అనంతపురం జిల్లాకు 50592 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనం మంజూరయ్యాయి . రాయదుర్గం నియోజకవర్గం రావాల్సిన వాటాలో ఐదు మండలాలకు సరిపడే మోతాదులో ప్రతి రైతుకు ఎకరా నుండి 20 ఎకరాలు ఉన్నవారికి వారి పొలానికి సరిపడి విత్తనాలు ప్రభుత్వం పూర్తిగా విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. వేరుశెనగ పంటకు సరిపడే సబ్సిడీ ఎరువులు కూడా ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వేరుసెనగ ధర ప్రతి 30 కేజీల బస్తాకు 2070 రూపాయలకు గాను అందులో సబ్సిడీ 1116 పోగా మిగిలిన సొమ్ము 1674 రైతు చెల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నూర్ ఏపీ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనం సీఐ సయ్యద్ చిన్న గౌస్

- పదవీ విరమణ వీడ్కోలు సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ - చిన్న గౌస్ పదవీ విరమణ పొందినా తన సేవలను ఉరవకొండలో కొనసాగించాలని సూచన

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త



పదవీ విరమణ పొందిన రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్ దంపతులను సన్మానిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

విధుల పట్ల అంకితభావం, నిబద్ధత, వరాన్వత్వం, మంతసామరస్యం కలగలిసిన వ్యక్తి సీఐ సయ్యద్ చిన్నగౌస్ అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సభ పట్టణంలోని సత్యం కన్వెన్షన్ హాల్లో శనివారం రాత్రి అట్టహాసంగా జరగగా



సన్మాన సభలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్



మాట్లాడుతున్న పదవీ విరమణ పొందిన రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్

మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సీఐ సయ్యద్ చిన్న గౌస్ దంపతులను శాలువా కప్పి పూలమాలతో మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సీఐ చిన్న గౌస్ తనకు అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వహించే నిబద్ధత కలిగిన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన ఏనాడు పదోన్నతుల కోసం పనిచేయలేదని తన తోటి సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూడగలిగిన, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని అండగా నిలిచిన గొప్ప మనసున్న వ్యక్తిని అన్నారు. తల్లిదండ్రులు, కుటుంబానికి ఎంత విలువ ఇస్తారో అంతే విలువను డిపార్టుమెంటుకు, తన తోటి ఉద్యోగులకు, సమాజానికి ఇస్తారని ఆయన పనితీరు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. చిన్న గౌస్ తన కెరియర్లో ఐదు ఎన్కౌంటర్లలో పాల్గొన్నారని ఈ విషయం చాలామందికి తెలియదని అన్నారు. సీఐ పదవీ విరమణ పొందినా ఉరవకొండ ప్రజలకు తన సేవలు అందించాలన్నారు. ఆయన కలుపుగోలుతనం వల్ల వేల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారని కొనియాడారు. సీఐ సతీమణి మంచి యోగ శిక్షకులని ఆమె ఆన్లైన్ ద్వారా జాతీయ స్థాయిలో ఎందరికో యోగాలో శిక్షణ ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. సభలో పోలీస్ శాఖలోని సహచర ఉద్యోగులు, పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు సయ్యద్ చిన్న గౌస్ తో ఉన్న అనుబంధం, వ్యక్తిత్వం గురించి సుదీర్ఘంగా ఉపన్యసించారు. పదవీ విరమణ సన్మాన సభకు యోగా గురువు నాగమల్లి ఓబులేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా వందలాదిగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు పోలీస్ శాఖలోని సిబ్బంది సీఐ చిన్న గౌస్ దంపతులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు, అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఉరవకొండ యుపిఎస్ సీఐ మహానంది, కూడేరు సిఐ రాజు, యుపిఎస్ ఎస్సై జనార్ధన నాయుడు, తహసిల్దార్ మహబూబ్ బాషా, మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, వివిధ సర్కిళ్ల సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా సీఐ చిన్న గౌస్ ఆత్మీయ వీడ్కోలు సభ ప్రారంభంలో ఖిఅమ్మఖి తొలి దైవం సామాజిక, సాంస్కృతిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులైన ప్రముఖ గాయకులు పాటిల్ రాజశేఖర్ నేతృత్వంలో సంస్థ చిన్నారులు చేసిన శాస్త్రీయ, సినీ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు సేవలు మరువలేనివి

ఆత్మీయ సన్మాన సభలో ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీరాములుకి ఘన సత్కారం



సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న దృశ్యం

కొత్తచెరువు మే 31 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు సేవలు మరువలేనివని డిఎస్‌డబ్ల్యూఐ శివ రంగ ప్రసాద్ పేర్కొన్నారు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి గణేష్ సర్కిల్ నందు ఉన్న సహాయ సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము నందు పదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి డిఎస్‌డబ్ల్యూఓ ఐ శివ రంగ ప్రసాద్ ఎఎస్డబ్ల్యువోలు రెడ్డి బాలాజీ, నరసింహారావు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీరాములు పెద్దవడుగూరు లో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు మొదట సారిగా 1985 లోకండక్టర్ జాబ్ లో చేరారు అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ లో చేరి 39 సంవత్సరాల నాలుగు నెలలు పాటు ఆశాఖలలో వివిధ పదవులలో విధులు నిర్వహించి వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ సహాయ సంక్షేమ శాఖ అధికారిగా రిటైర్డ్ అవుతున్న ఆయన ను పలువురు ఉద్యోగులు ప్రశంసించారు ఉద్యోగంలో ఎక్కడ మచ్చలేని వ్యక్తిగా మంచిపేరు సంపాదించుకున్నారన్నారు తనకు తన కుటుంబం కన్నా ఉద్యోగమే పరమావది గా భావిస్తూ నిరు పేద పిల్లలు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ సహాయ సహకారాలు అందించేవారు హాస్టల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసేవారు ఇటీవల కొత్తచెరువు బాయ్స్ హై స్కూల్ కు సందర్శించినప్పుడు ఆ స్కూలుకి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తన వంతు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన ఉదార తను చాటుకున్నారు పదవివిరమణ అనంతరం ఆయన శేషజీవితం ఆయురారోగ్యాలతో భార్య పిల్లలతో ఆనందంగా గడపాలని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు పదవి విరమణ అనంతరం కూడా తమ సేవ లుసంక్షేమ శాఖకి సహాయ సహకారాలు అందించాలని ఉద్యోగులు కోరారు ఏ ఎస్ డబ్ల్యూ శ్రీరాముల మాట్లాడుతూ. తను బాల్యదశ నుంచి ఆధ్యాత్మికతతో భగవద్గీతను చదవడం క్రమశిక్షణతో ఉండడం వల్లనే నాకు కుటుంబంలో కానీ వివిధ శాఖలో పనిచేసిన ఉద్యోగరీత్యాగాని ఇంత మంచి పేరు రావడం జరిగింది ఎందుకు నాకుచాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం ఆయనకి తన సతీమణితో కలసి పూలమాలలో బొకేలు దుశలవాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి హాస్టల్ వార్డెన్స్ సహాయ సంక్షేమ శాఖ ఉద్యోగులు ఇతర శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# వాల్మీకి సర్కిల్లో నూతన శోభ చిత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు




వాల్మీకి సర్కిల్ అభివృద్ధి నమూనా చిత్రం

**కళ్యాణదుర్గం, మే 31 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న వాల్మీకుల ఆరాధ్య దైవం వాల్మీకి సర్కిల్ లో ఉన్న పాత విగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సర్కిల్ ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు నమూనా చిత్రాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు శనివారం విడుదల చేశారు. ఎన్నికల సమయంలో వాల్మీకి సర్కిల్ ను శోభాయమానంగా అభివృద్ధి చేసి వాల్మీకికి సముచిత గౌరవాన్ని ప్రాసెస్తాన్ని కలిగిస్తామని ఇచ్చిన హామీ మేరకు కొత్త వాల్మీకి సర్కిల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నమూనా చిత్రాన్ని విడుదలచేయడంపట్ల వాల్మీకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ మనోభావాలకు అనుగుణంగా నూతన వాల్మీకి విగ్రహంతో పాటు సర్కిల్‌ని కొత్తహంగులతో నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మవరంలోని సర్వే నెంబరు 650లో దొంగపట్టాలను రద్దు చేస్తాం...!

ప్లంబర్స్‌కు డిప్యూటి తహసీల్దారురేశ్ బాబు హామీ...!

ధర్మవరం, మే 31(ప్రభాతవార్త)



రిలేదీక్షల్లో కుర్చున్న ప్లంబర్స్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేస్తున్న దృశ్యం

సర్వే నెంబర్ 650.2లో 76 దొంగపట్టాలను రద్దు చేస్తామని డిప్యూటి తహసీల్దార్ సురేష్ బాబు తెలిపారు. 650.2లో అవినీతి, అక్రమాలను విచారణ చేపట్టాలని 11 రోజులుగా చేపడుతున్న రిలేదీక్షలను శనివారం డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌బాబు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.6502 సర్వేనెంబరులో అనర్హులైన వారి పట్టాలను రద్దు చేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరుచేసా మని ఆయన తెలిపారు. అనంతరం సీపీఐ నియోజకవర్గకార్యదర్శి ముసుగుమధు మాట్లాడుతూ 650.2లో అన్యాక్రాంతం చేసిన వారిపై 420 కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మికసంఘం నాయకులు ఎర్రంశెట్టిరమణ, చేనేతకార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెం కటస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టిరవికుమార్, ప్లంబర్స్ అసోషియేషన్ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు ఆదినారాయణ, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య,మసూద్, సురేంద్ర,నాగేంద్ర, చిన్న, జనార్దన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీగా సోమశేఖర్ రెడ్డి

పుట్టపర్తి, మే 31, ప్రభాతవార్త



సోమశేఖర్ రెడ్డి

వైయస్సార్ పార్టీ వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీగా పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ రెడ్డిని నియమించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఈ అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ శ్రేయస్సుకు పనిచేయడంతో పార్టీ అగ్రనేతలు తనను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. సోమశేఖర్ రెడ్డి ఎంపిక పట్ల వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ కార్మిక అధ్యక్షులు పూర్ణానందతో పాటు పలువురు నేతలు హర్షం వెలిబుచ్చారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- సమర్థవంతమైన అధికారి నీలకంఠరెడ్డి - పదవీ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు: మే 31 ప్రభాతవార్త.



తాసిల్దార్ నీల కంఠ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ఓ శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శనివారం కొత్తచెరువు మండల తహసీల్దార్ నీలకం రెడ్డి కి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన పదవీ విరమణ ఆత్మీయ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1987లో ఉద్యోగ ప్రస్తావాన్ని కొనసాగించిన నీలకంఠ రెడ్డి తమ ఉద్యోగ బాధ్యతలను ఎంతో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రతి ఉద్యోగి ఆయా ఉద్యోగ రంగంలో కష్టపడి పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు అలాంటి వారిలో నీలకంఠ రెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా తమ విధులను నిర్వర్తించారని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయాలనే ఆలోచన తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం ఉద్యోగికి మాత్రమే దక్కుతుందని ఇది దేవుడిచ్చిన ఒక వరం అన్నారు. ఆయన తన ఉద్యోగ ప్రస్థానాన్ని అత్యంత విజయవంతంగా కొనసాగించడం వెనుక అయన సతీమణి సరస్వతి ,వారి కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు. నీలకంఠరెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మంచి అయూరు ఆరోగ్యాలతో ఉండేలా ఆశీస్సులు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొత్త చెరువు,బుక్క పట్నం, పుట్టపర్తి మండలాల తహసీల్దార్లు ,రెవిన్యూ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,తహశీల్దార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రభుత్వ చౌక దుకాణాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, మే 31, ప్రభాతవార్త

గత వైసిపి పాలనలో ఎండియు వాహనాల ద్వారా పేదలకు ప్రభుత్వం అందజేస్తున్న బియ్యాన్ని జూన్ 1 నుంచి డీలర్ల ద్వారా చౌక ధాన్యపు దుకాణాల ద్వారా ద్వారా అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు బీసీ కాలనీలో ఉదయం 7:30 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో చౌక బియ్యాన్ని పేదలకు పంపిణీ కార్యక్రమం చేపడతారు. అక్కడినుంచి బుక్కపట్నం మండలం జానకంపల్లిలో ఉదయం 8 గంటలకు,పుట్టపర్తి మున్సిపాలిటీలో ఉదయం 8:30 గంటలకు కోనంకి,నల్లమాడ మండలం గోపేపల్లి లో ఉదయం 9:30 గంటలకు,ఓడి చెరువు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు,ఆమడగూరు మండలంలో ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా బియ్యం పంపిణీ కార్యక్రమం జరగనుంది.

# యోగా ఆంధ్ర2025 కార్యక్రమాన్ని విజయవంతంచేయండి...!

ధర్మవరం, మే 31(ప్రభాతవార్త)



అధికారులతో సమావేశమైన ఆర్డీఓమహేశ్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీఓ మహేశ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ చాంబర్ లోయోగాంధ్ర2025 క్యాక్రమంవిజయవంతంపై ప్రభుత్వశాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.....జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జూన్ 10న ధర్మవరంలో నిర్వహించేయోగాంధ్ర2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్కుమార్లు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి పలు శాఖలకు సం బంధించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా జీవిం చడానికి దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ హేమంత్ కుమార్ డీఎల్పీఓ శివకుమారి, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరిబాయి, ఎంపీడీఓ, ఎంఈఓలు, సీడీపీఓలు, డ్వామా, డీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య...!

ధర్మవరం, మే 31(ప్రభాతవార్త)



ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నభాగ్య

అత్తింటి వారి వేధింపులు తాళలేక శాంతినగర్ కు చెందిన ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకుపాల్పడినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు..పట్టణంలోని శాంతినగర్ కు చెందిన భాగ్య(34)ను కడప జిల్లా వేంపల్లి మండల కేంద్రానికి చెందిన చిన్ననరసింహులుకు 11 ఏళ్లక్రితం వివాహం అయింది. అయితే వీరి కాపురం కొన్నేళ్లు సజావుగాసాగింది. ఆ తరువాత అదనపు కట్నం కోసం భర్త చిన్ననరసింహులు, అత్త సుబ్బమ్మ, మామ పెద్ద నరసింహులు తరచూ వేధింపులకు గురిచేసేవారు. భాగ్య 20 రోజులక్రితం పుట్టినిల్లు అయిన ధర్మవరంకు వచ్చింది. ఈ క్రమంలో శనివారం ఉదయం చీర కట్టుకుని వస్తానని గదిలోకి వెళ్లి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి గదితలుపులు తీయగా భాగ్య ఉరికి వేలాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికితరలించారు. మృతురాలి తల్లి కొండమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ తెలిపారు. మృతురాలికి నిఖిల్, దేమాన్ష్ లు ఉన్నారు.

# అత్తింటి వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వివాహిత...!

భర్త, అత్త, ఆడపడచులపై కేసు నమోదు చేసిన పోలీసులు...!

ధర్మవరం, మే 31(ప్రభాతవార్త)

అత్తింటివారు తరచూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ కాలవ పల్లవి పిర్యాదు మేరకు భర్త, అత్త, అడపడచులపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు..పట్టణంలోని శాంతినగర్కు చెందిన కాలవ పపల్లవి యాడికి చెందిన జనార్దన్తో 14 ఏళ్లక్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గత కొన్ని రోజులుగా భర్త, అత్త శ్రీదేవి, అడపడచులు భద్రావతి, హేమావతిలు అనవసరంగా గొడవ పడుతూ శారీరకంగా, మానసికంగా వేధిం చడంతోపాటు విడాకులు ఇవ్వాలని లేకపోతే చంపుతామంటూ బెదిరిస్తున్నారని పల్లవి పిర్యాదులో పేర్కొంది. ఈ పిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు సీఐతెలిపారు.

